***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202, Fax : 0866-2577203.

E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

**ఈరోజు ఉదయం మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మదు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు గార్లు విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. విలేఖర్ల సమావేశంలో ఇచ్చిన నోట్‌ను ప్రచురణార్థం పంపుతున్నాం. – జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి.**

**తేది : 15 ఫిబ్రవరి, 2019**

రాష్ట్ర ప్రభుత్వం తన పదవీకాలం ముగుస్తున్న తరుణంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రకటించిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి. ప్రభుత్వం ఘనంగా ప్రకటించి ఆచరణలో మాత్రం విడతల వారీగా సహాయం చేస్తామని చెప్పడం రైతులను, మహిళలను మోసగించడమే. ఎన్నికల కోడ్ అమలులోకి రానున్నందున ప్రభుత్వం ప్రకటించిన సాయం తమకు అందుతుందో లేదోనన్న అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల ఎన్నికల కోడ్ అమలు కావడానికన్న ముందే ఈ పథకాల డబ్బు విడతల వారి కాకుండా ఒకేసారి అమలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం. అలా చేయని పక్షంలో ఈ పథకాలన్నీ కేవలం ఓట్లు పొందడానికి ప్రకటించిన పథకాలుగానే భావించాల్సి వుంటుంది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

ఖరీఫ్ సీజన్‌లో 348 కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించగా, ప్రస్తుత రబీ సీజన్‌లోనూ 257 కరువు మండలాలు ప్రకటించింది. ఈ స్థితిలో రైతులు పెట్టుబడి నష్టపోయి ఉన్నారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే వేరుశనగ రైతులు ఎకరానికి రూ. 25 వేల చొప్పున రూ. 937 కోట్లు నష్టపోయారు. ఇటీవల వచ్చిన తిత్లీ, పెథాయ్ తుఫాన్‌ల వల్ల చేతికొచ్చిన పంటలు దెబ్బతిని రైతాంగం నష్టపోయారు. కరువు, తుఫాన్‌లకు నష్టపోయిన రైతాంగానికి ఇవ్వాల్సిన పరిహారాలను వెంటనే చెల్లించాలి.

ఈ నేపథ్యంలో రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం పెట్టుబడి సాయం క్రింద కేంద్రం రూ. 6,000లు, రాష్ట్ర రూ. 4,000 కలిపి మొత్తం రూ. 10,000 ఒకే విడతలో తక్షణం చెల్లించాలి.

రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది కౌలురైతులు ఉన్నారు. వారికి ఈ పథకం అమలు గురించి ఇతిమిద్ధంగా తేల్చలేదు. వాస్తవ సాగుదార్లయిన కౌలురైతులందరికీ అన్నదాతా సుఖీభవ ఇతర రైతులతోపాటుగానే కౌలురైతులకు ఒకే విడత ఈ మొత్తం చెల్లించాలి.

పంటల పెట్టుబడికి పెరిగిన ఖర్చులను దృష్టిలో పెట్టుకొని ఈ మొత్తాన్ని రూ. 25,000లకు పెంచాలి.

ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించి నాలుగున్నరేళ్ళు అయినా ఇప్పటికి 3 విడతలు మాత్రమే చెల్లించింది. మరో రెండు విడతలు సుమారు 8 వేలు ఇంకా చెల్లించాల్సి వుంది. దీనిని కూడా వాయిదాల ప్రకారం కాకుండా 4,5 విడతల రుణమాఫీ బకాయిలను వెంటనే రైతులకు చెల్లించాలి.

రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలకు పసుపు – కుంకుమ పథకం క్రింద చెల్లిస్తామన్న రూ. 10,000లను పోస్టు డేటెడ్‌తో చెక్కులు కాకుండా ఒకేసారి చెల్లించాలి. డ్వాక్రా మహిళలకు ఇస్తానన్న స్మార్ట్ ఫోన్‌లను వెంటనే ఇవ్వాలి.

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను మళ్ళిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిని వెంటనే ఆపాలి. సబ్‌ప్లాన్ నిధులను ఆయా తరగతుల ప్రజల అభివృద్ధికోసం మాత్రమే ఖర్చు చేయాలి.

= = = =